కస్తూర్బాలో నాణ్యమైన వసతులు

● బాగా చదివి మంచి పేరుతేవాలి ● కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టరు ● కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

సుండుపల్లె, సెప్టెంబరు 6: విద్యార్థినులు బాగా చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రానికి సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కస్తూర్బాల్లో ఎక్కువ శాతం పేద విద్యార్థులు చదువు తుంటారని, మంచి సౌకర్యాలను కల్పిస్తే బాగా చదివి సమాజానికి ఉపయోగపడతారన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్, సబ్‌కలెక్టర్

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో సుమారు రెండు గంటల పాటు మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. భోజనం సరిగ్గా లేకపోయినా, ఏమైనా సమస్యలు ఉన్నా చెప్పాలని, వాటిని పరిష్కరించేందుకే వచ్చామని చెప్పడంతో ప్రహరీ గోడ లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని, గదుల కొరత ఉందని ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సబ్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి వంటగదిని, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
3
శనివారం 7 సెప్టెంబరు 2024

ములకలచెరువులో వినాయకుడి విగ్రహాలు కొంటున్న భక్తులు



వివిధ రకాల ఆకృతులు, సైజుల్లో విక్రయానికి వుంచిన వినాయకుడి ప్రతిమలు



లంబోదర.. స్వాగతం

● వాడవాడలా మొదలైన చవితి సందడి ● వేడుకలకు సర్వం సిద్ధం ● గ్రామాలకు తరలిన విగ్రహాలు

రాయచోటిటౌన్, సెప్టెంబరు 6: ఏ కార్యం తలపెట్టినా మొదటగా విఘ్నేశ్వరుడికి పూజ చేస్తారు. విఘ్నాలు తొలగాలని వేడుకుంటారు. విజయాలు చేకూర్చే గణనాథుడి పండుగను యువకులు ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు అత్యంత వేడుకగా జరుపుకోనున్నారు. ఇప్పటికే వాడవాడలా బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతి వీధిలో మండపాలను ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభంకానున్నాయి. ఎక్కడ చూసినా సందడి నెలకొంది. కాగా జిల్లా కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో రాయచోటి మున్సిపల్ కార్యాలయం సమీపంలో మట్టి వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసి ఉచితంగా పంపిణీ చేశారు.

వాహనాల్లో విగ్రహాల తరలింపు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా యువకులు వినాయకుడి భారీ విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లు, ఆటోల ద్వారా వారి వారి ప్రాంతాలకు తరలించారు. జై గణేశా.. జైజై గణేశా అంటూ కేకలు వేశారు. కాగా.. కొలువుదీరిన గణపయ్యలకు మూడు లేదా ఐదు లేదా ఏడురోజుల పాటు పూజలు నిర్వహిస్తారు. కొన్నిచోట్ల 9, 11 రోజులు కూడా పూజా కార్యక్రమాలు చేస్తుంటారు. తదుపరి గణేశ్ నిమజ్జనంతో చవితి వేడుకలు ముగుస్తాయి. నిమజ్జనానికి జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం వివిధ ప్రాంతాలను ఇప్పటికే ఎంపిక చేశారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై కూడా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు వివరించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తుకు సన్నద్ధమైంది.

చుక్కలనంటిన పూలు, పండ్ల ధరలు

పండుగ సందర్భంగా పూలధరలు చుక్కలనంటాయి. కిలో చామంతి పూలు రూ.400లకు విక్రయించారు. ఇక పండ్ల ధరలు ఏవి చూసినా ఆకాశాన్నంటాయి. ఆపిల్, దానిమ్మ, తదితరవి జత రూ.వంద అమ్ముతున్నారు. ఇక అరటి ఆకులు, మామిడాకులు, గరిక తదితర సామగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు వ్యాపార సముదాయాలకు రావడంతో కిక్కిరిసింది.




పీలేరులో పూలు, పండ్లు, పూజాసామగ్రి అంగళ్ల వద్ద రద్దీ


కిక్కిరిసిపోతున్న ములకలచెరువు వారపు సంత

రాయచోటిలో మట్టి వినాయక విగ్రహాలను విక్రయిస్తున్న దృశ్యం



జిల్లా ప్రజలకు చవితి శుభాకాంక్షలు

● రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

● సర్వ విఘ్నాలు తొలగి జిల్లా సమగ్రంగా అభివృద్ధి కావాలి

● కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటిటౌన్, సెప్టెంబరు 6: సర్వ విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే ఆ మహాగణపతి జిల్లా ప్రజలందరికీ పరిపూర్ణమైన ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, భగవంతుడి ఆశీస్సులు జిల్లాపై ఎల్లవేళలా ఉండాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 7న శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని వారు ఆకాంక్షించారు.

పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 6: మంగంపేట ఆర్‌అండ్‌ఆర్ ఐదవ ప్యాకేజీ సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగంపేట గ్రామంలో సహాయ పునరావాసం నిమిత్తం ఆర్‌అండ్‌ఆర్ ఐదవ ప్యాకేజీలో కాపుపల్లి, హరిజనవాడ, అరుంధతివాడలలో జరుగుతున్న మౌలిక వసతుల పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, భూసేకరణ అంశాలపై శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఏపీఎండీసీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్‌శాఖకు సంబంధించి సబ్‌స్టేషన్ పనులు 20 శాతం పూర్తి చేశారని, పోల్స్, లైన్ల ఏర్పాటు పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. రెండు నెలల్లోగా వందశాతం పనులు పూర్తి చేయాలని విద్యుత్‌శాఖకు సూచించారు. నీటి సరఫరా కొరకు 15 రోజుల్లోగా నీటి పైపులైన్లు, కనెక్షన్, బోర్‌వెల్స్ ఏర్పాటు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నిదియాదేవి, ఏపీఎండీసీ సీపీఓ సుదర్శన్‌రెడ్డి, తహసీల్దారు పీర్‌మున్ని, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్, దేవదాయ తదితర శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైలు తాత్కాలిక రద్దు

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 6 : గిద్దలూరు - దిగువమెట్ట రైల్వేస్టేషన్ల మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో కడప మీదుగా గుంటూరు, తిరుపతి మధ్య నడిచే 17261 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు రద్దు చేశామని కడప రైల్వేసీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్ధన్ తెలిపారు. అలాగే కడప మీదుగా తిరుపతి, గుంటూరు మధ్య నడిచే 17262 రైలు ఈ నెల 18 నుంచి 21వతేదీ వరకు రద్దు చేశామన్నారు.

పుట్ట నుంచి మన్ను స్వీకరిస్తున్న టీటీడీ అర్చకులు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



బాలాలయ అంకురార్పణ ప్రారంభం

ఒంటిమిట్ట, సెప్టెంబరు 6: కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా బాలలయ అంకురార్పణ పూజలను టీటీడీ ఆస్థాన పురోహితులు రాజేష్‌బట్టర్ నేతృత్వంలో టీటీడీ అర్చకులు చేపట్టారు. కోదండరామాలయంలో ధర్మాలయ మరమ్మతుల కారణంగా అంతరాలయాన్ని ఈ నెల 8 నుంచి గర్భాలయం మూసివేయనున్న నేపథ్యంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాలకు రామాలయంలో బాలలయ అంకురార్పణను నిర్వహించారు. మూలవిరాట్‌తో పోలిన చెక్క విగ్రహాలను తయారు చేసి గర్భాలయంలోని సీతా రామ లక్ష్మణుల అనుగ్రహ శక్తిని నూతనంగా తయారు చేసిన సీతారామ లక్ష్మణ విగ్రహాల్లోకి స్వామివారి శక్తి సామర్థ్యాలను అర్చకులు అనువదింపజేయనున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న బాలలయ పూజలను శుక్రవారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభించారు. ముందుగా రామాలయంలోని పుట్ట నుంచి పుట్ట మన్ను స్వీకరించి హోమగుండంలో ఉంచి నూతనంగా తయారు చేసిన సీతారామల లక్ష్మణులను రంగమండపంలో నుంచి ఆగమశాస్త్ర ప్రకారం అర్చకులు స్వామి వారి పూజ కైంకర్యాలను నిర్వహించారు. ముందుగా విచక్షణ పూజ, పుణ్యాహవచనం నిర్వహించి శాస్త్రోక్తంగా స్వామివారికి వేదపండితులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ అర్చకులు రాజేష్‌బట్టర్, వీణారాఘవాచార్యులు, శ్రావణ్‌కుమార్, మనోజ్‌కుమార్, పవన్ కుమార్, టీటీడీ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.


కలశంతో రామాలయంలో సుగంధ ద్రవ్యాలతో సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు

ముగిసిన కోదండరాముని పవిత్రోత్సవాలు

ఏకశిలా నగరిలోని కోదండరామాలయంలో పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ఆగమశాస్త్ర ప్రకారం అర్చకులు స్వామి వారి పవిత్రాలు సమర్పించారు. హోమగుండంలో హోమాన్ని నిర్వహించి అనంతరం పవిత్రాలను మూలవిరాట్ అయిన సీతారామ లక్ష్మణ మూర్తుల వద్ద ఉంచి వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. యాగశాలలో విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, ద్వారతోరణ, ఆరాధన, అగ్నిప్రతిష్ఠ, పవిత్ర దేవతాహోమం, తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలతో రామాలయం మొత్తం సంప్రోక్షణ చేశారు. మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. కార్యక్రమంలో టీటీడీ అర్చకులు రాజేష్‌బట్టర్, వీణారాఘవాచార్యులు, శ్రావణ్‌కుమార్, మనోజ్‌కుమార్, పవన్‌కుమార్, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇసుక పూర్తి ఉచితం

● నిర్వహణ చార్జీలు మాత్రమే వినియోగదారుడు చెల్లించాలి ● ఒక టన్నుకు లోడింగ్ కోసం మొత్తం రూ.328

● దూరాన్ని బట్టి వాహనానికి రవాణా చార్జీలు ● అన్నమయ్య జిల్లాలోనే తక్కువ ● రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లె

రాయచోటి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇసుకను పూర్తి ఉచితంగా ఇస్తుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉచిత ఇసుక విధానంపై ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ప్రజలకు మూడు రీచ్‌ల ద్వారా 5.15 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లాకు సంబంధించి రాజంపేట మండలం చెయ్యేరు నది వద్ద బుడుకుంటపల్లెలో మూడు ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఇసుక రీచ్‌ల ద్వారా ప్రజలు ఉచితంగా ఇసుకను పొందవచ్చన్నారు. రాయచోటి, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల వినియోగదారులు సానిపాయి సచివాలయంలో, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల వినియోగదారులకు కూచివారిపల్లె గ్రామ సచివాలయంలో ఇసుక కోసం బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఇసుక కావాలంటే.. డీజిల్టేషన్ పాయింట్‌కు వెళ్లి ఇసుక పొందవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన ప్రకారం.. ప్రజలకు ఇసుక పూర్తిగా ఉచితమని, కేవలం నిర్వహణ ఛార్జీలు, రవాణా ఛార్జీలు మాత్రమే వినియోగదారుడు చెల్లించాలన్నారు. ఒక టన్ను ఇసుకకు మొత్తం రూ.328 లోడింగ్ కోసం నిర్వహణ ఛార్జీలు మాత్రమే చెల్లించాలన్నారు. దూరాన్ని బట్టి 0 కి.మీ. నుంచి 10 కి.మీ. వరకు 10 నుంచి 20 కిలోమీటర్లు, 20 కి.మీ నుంచి ఆ పై దూరానికి ట్రాక్టర్, ట్రైలర్, 6, 10, 12 టైర్ల గూడ్స్ వాహనానికి రవాణా చార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. ఇతర జిల్లాలతో పోల్చితే.. అన్నమయ్య జిల్లాలో రవాణా చార్జీలు చాలా తక్కువన్నారు. ఎక్సకవేటర్ల వంటి యంత్రాలు లేకుండా ఎద్దుల బండ్ల మీద ఎంత ఇసుకనైనా ఉచితంగా తీసుకెళ్లవచ్చని, ప్రజలెవరూ బ్లాక్‌లో ఇసుకను కొనుగోలు చేయవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే.. ఒక రూపాయి కూడా ఎక్కువ చెల్లించవద్దన్నారు. హౌసింగ్, ఇతరత్రా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఇసుక అందుబాటులో ఉంటుందని, ఉచిత ఇసుకను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో జిల్లా నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులు, వైసీపీ నాయకులు బెంగుళూరు, మద్రాసు వంటి పక్క రాష్ట్రాలకు రోజుకు వందల ట్రిప్పర్ల ఇసుకను అక్రమంగా తరలించి.. కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కనీసం ఒక స్పూన్ ఇసుకను కూడా వేరే జిల్లాలు, రాష్ట్రాలకు తరలించనీయమన్నారు. విజయవాడలో వచ్చిన వరదలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. కనీస అవగాహన లేకుండానే.. నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. వరదలో చిక్కుకున్న ప్రజలను ఆదుకునేందుకు.. రాష్ట్ర మంత్రివర్గాన్ని, ఎమ్మెల్యేలను, ఐఏఎస్‌లు వందల మందిని చంద్రబాబు రోజూ అప్రమత్తం చేస్తూ.. సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేయింబవళ్లు.. రాష్ట్ర యంత్రాంగం మొత్తం వరద సహాయక చర్యలపైనే దృష్టి సారించిందన్నారు. తన సొంత జిల్లాలో అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులు ఎందుకు కొట్టుకుపోయాయో? ఎలా కొట్టుకుపోయాయో? ఆ ప్రాజెక్టుల కింద నష్టపోయిన వాళ్లకు, అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏ మేరకు సాయం చేశారో? చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సాయంపై వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు. సమావేశంలో తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జ్ జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక పాలసీని పారదర్శకంగా అమలుచేయాలి : మంత్రి

రాజంపేట, సెప్టెంబరు 6: జిల్లాలో ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఇసుక రీచ్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రాజంపేట మండలం బాలరాజుపల్లెలో ఇసుక రీచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం నిర్వహణ చార్జీల వసూలుతో వినియోగదారులకు డిపోల ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇసుక నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు ఇసుక సరఫరా చేయాలని, ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలందరూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల వల్ల ప్రస్తుతం ఇప్పుడు ఇసుక లభించక ఎంతో ఇబ్బంది పడుతున్నప్పటికీ, అన్ని రంగాలకు సంవృద్ధిగా ఇసుక సరఫరా చేసేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం ఇంత గొప్ప సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజం పేట మండలం చెయ్యేరునది వద్ద బోడుగుంటపల్లెలో 3 ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేశామని, 1వ రీచ్‌లో 2.28 లక్షల మెట్రిక్ టన్నులు, 2వ రీచ్‌లో 95700 మెట్రిక్ టన్నులు, 3వ రీచ్‌లో 1.92 లక్షల మెట్రిక్ టన్నులు, మొత్తం 5.15 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.


బాలరాజుపల్లె వద్ద ఉచిత ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్

చేపల అక్రమ వేటగాళ్లకు రూ.20వేలు జరిమానా



మాట్లాడుతున్న మత్స్యశాఖ అధికారిణి శాంతి

బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 6: లైసెన్సులు లేకుండా బ్రహ్మంసాగర్ ప్రాజెక్టులో అక్రమంగా చేపలు పడుతున్న వారిపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని.. రూ.20వేలు జరిమానా విధించినట్లు ఉప మత్స్యశాఖ సంచాలకులు కె.శాంతి తెలిపారు. శుక్రవారం బ్రహ్మంగారి మఠంలోని మత్స్యశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం బ్రహ్మంసాగర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి శాంతి మాట్లా డుతూ బ్రహ్మంసాగర్‌లో చేపలు పట్టుకోవాలంటే ఖచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఉండేవారికి ప్రాముఖ్యత ఉంటుందని, ఇతర జిల్లాల, మండలాలకు చెందిన వ్యక్తులకు చేపల వేటకు అనుమతులు లేవన్నారు. కార్యక్రమంలో మండల మత్స్యశాఖ అధికారి కిరణ్‌కుమార్, సొసైటీ సభ్యులు ఉన్నారు.

20 టీయంసీలు దాటిన గండికోట నీటిమట్టం

కొండాపురం, సెప్టెంబరు 6: గండికోట ప్రాజెక్టులో నీటిమట్టం శుక్రవారం 20 టీయంసీలు దాటినట్లు డీఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. సీబీఆర్‌కు 1500 క్యూసెక్కులు, పైడిపాలెం రిజర్వాయిర్‌కు 770 క్యూసెక్కులు, వామికొండ, సర్వ రాయసాగర్‌కు 600 క్యూసెక్కుల చొప్పున గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గండికోట ప్రాజెక్టులోకి జీఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ ద్వారా 10000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్నట్లు తెలిపారు. కాగా గండికోట ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు.

వెలిగల్లు ప్రాజెక్టులో నిమజ్జనాలు నిషేధం

గాలివీడు, సెప్టెంబరు 6: వెలిగల్లు ప్రాజెక్టులో గణనాధుల నిమజ్జనాలను నిషేధించినట్లు ప్రాజెక్టు డీఈ శిరీష్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో మండలం నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి అధిక సంఖ్యలో వెలిగల్లు ప్రాజెక్టుకు నిమజ్జనం కోసం అధిక సంఖ్యలో గణనాధులను తరలించేవారని తద్వారా నీటి కాలుష్యం ఏర్పడుతుందని భావించి ఈ ఏడాది ప్రాజెక్టులో గణనాధుల నిమజ్జనాలను నిషేధించినట్లు తెలిపారు. ఇదివరకే తహసీల్దార్‌కు, స్థానిక పోలీసులకు నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఏపీ టీం కోచ్‌గా నాయబ్‌రసూల్



పోరుమామిళ్ల, సెప్టెంబరు 6: తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో ఈనెల 8,9,10 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో జరగ బోయే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఏపీ టీం కోచ్‌గా కడప జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, పోరుమామిళ్ల వాసి మాస్టర్ నాయ బ్‌రసూల్‌ను నియమించినట్లు రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఈపోటీల్లో అన్ని జిల్లాల నుంచి సబ్ జూనియర్స్, జూనియర్స్ క్రీడాకారులు పాల్గొంటున్నారని నాయబ్‌రసూల్ తెలిపారు.

వరద బాధితులకు లక్ష ఆర్థికసాయం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న గన్నే సుబ్బనరసయ్య

రాజంపేట టౌన్, సెప్టెంబరు 6: విజయవాడలో వరదముంపు బాధితులకు రాజంపేట మండల అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య ఆర్థిక సాయం అందేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాత్రింబవళ్లు రాష్ట్ర యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ.. యుద్ధ ప్రాతిపదికన విజయవాడ నగరాన్ని రూపు దిద్దుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు అండగా నిలిచిన ఏకైక నేత బాబు అని ఆయన కొనియాడారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన నరహరిపురం విద్యార్థులు



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

చాపాడు, సెప్టెంబరు 6: మండలంలోని నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 3ఎసైడ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి గోల్డ్‌మెడల్స్ సాధించారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహశాస్త్రి తెలిపారు. కావలిలో గురువారం జరిగిన అండర్-19 బాలికల విభాగంలో కృపావతి, చందన, లహరి మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో మస్తాన్‌వలి, సూర్యచైతన్యలకు బ్రాంజ్‌మెడల్స్ సాధించారని తెలిపారు.

పాటూరు విద్యార్థుల ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నందలూరు, సెప్టెంబరు 6: రాష్ట్రస్థాయి 3ఎ సైడ్ వాలీబాల్ అండర్-14 బాల బాలికల పోటీల్లో మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచారు. నెల్లూరు జిల్లా కావలిలో ఈనెల 5న జరిగిన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవీలత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందించారు.

ఆలయాల ద్వారా భక్తి భావం : మంత్రి మండిపల్లి



గాలివీడులో రామాలయ రాజగోపురాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

గాలివీడు, సెప్టెంబరు 6: ప్రస్తుత సమాజంలో ఆలయాల ఏర్పాటుతో ప్రజల్లో భక్తిభావం పెంపొందడంతో పాటు సంఘంలో సమైక్యత ఏర్పడుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాలివీడులోని కోదండ రామాలయంలో నూతనంగా నిర్మించిన రాజగోపురాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రికి జిల్లా దేవదాయ, ధర్మాదాయశాఖ అధికారి విశ్వనాథం, వేదపండితులు నాగ ఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రామాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశేష కృషి చేస్తుందని తెలిపారు. గతంలో దేవాలయాల్లో ధూప దీప నైవేద్యానికి నెలకు కేవలం రూ.5 వేలు ఇస్తుండగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అర్చకుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆ మొత్తాన్ని పదివేలకు పెంచారన్నారు. దేవాలయ భూములు ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజా సమస్యలపై వినతులను స్వీకరించారు. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రితేశ్‌రెడ్డి, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు లక్ష్మిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ భాగ్యలత, మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు గీదర ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పార్థసారధిరెడ్డి, టీడీపీ నాయకుడు కొండ్రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో గంగాధర్ గౌడ్

చక్రాయపేట, సెప్టెంబరు 6: మండలంలోని గండికొవ్వూరు గ్రామంలో ఇసుకు రీచ్‌కు సంబంధించి డీఆర్వో గంగాధర్‌గౌడ్ పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. గండికొవ్వూరు సమీపాన పాపాఘ్నిలో ఇసుక తవ్వకం చేపట్టడంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఇక్కడ ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే భూగర్భజలాలు తగ్గిపోతాయని.. పంట పొలాలకు నీరు లేకుండాపోయి.. వేలాది ఎకరాలు బీడుగా మారిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలు చేపడితే వాహనాల కింద పడి ఆత్మహత్య చేసుకుంటామన్నారు. ఇక్కడ ఇసుక రీచ్‌లు వద్దని మూకుమ్మడిగా వాదనలు వినిపించారు. డీఆర్వో వారికి సర్ది చెప్పిన వినలేదు. ఇక్కడ పరిస్థితిని కలెక్టర్‌కు తెలియజేస్తానని చెప్పడంతో వారు శాంతించారు. ఆర్డీఓ వెంకటేశులు, తహసీల్దార్ విజయకుమారి, గ్రౌండ్ వాటర్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఎమ్మెల్యే ఆది సాయం

● పోలీసు సేవలను గుర్తించి రూ.2లక్షలు వితరణ



విజయవాడలో పోలీసులకు సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 6: ఇటీవలన కురిసిన భారీ వర్షాలకు విజయవాడలోని పలు ప్రాంతాల్లో వరద బాదితుల సహాయార్థం కోసం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి వెళ్లారు. అందులో భాగంగా గత రెండు రోజులుగా అక్కడ బాధితులతో మాట్లాడి వారికి ఇంటింటికి వెళ్లి దుప్పట్లు, మెడికల్ కిట్లు, ఆహార పదార్థాలు, చీరెలు, టవళ్లు పంపిణీ చేశారు. అనంతరం శుక్రవారం విజయవాడలో వరదబాదితులకు పోలీసులు చేస్తున్న సేవలను గుర్తించి రూ.2లక్షలు వితరణ చేసినట్లు తెలిపారు. టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, దేవగుడి యూత్ నాగేశ్వరరెడ్డి బృందం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, వేపరాల కుమార్, మహబూబ్‌బాష (జార్జి), జాకీర్, వంగల నాగేంద్రయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



రామాపురం, సెప్టెంబరు6: కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ఘాట్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపీర్ (24) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గువ్వలచెరువుకు చెందిన రెడ్డిపీర్ స్కూటీలో ఘాట్‌పైకి వెళుతుండగా శివాలయం వద్దకు రాగానే కడప వైపు నుంచి వస్తున్న కారు ఢీకొంది. దీంతో రెడ్డిపీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.

టిప్పర్, ఎక్స్‌కవేటర్ సీజ్

వేంపల్లె, సెప్టెంబరు 6: వేంపల్లె పట్టణం కడప రోడ్డులోని పంచాయతీ పార్క్ వెనుక అక్రమంగా డంప్‌చేసిన ఇసుకను ఎక్స్‌కవేటర్ ద్వారా టిప్పర్‌తో ఇతర ప్రాంతానికి తరలిస్తుండగా ఎస్ఐ తిరుపాల్ నాయక్ పట్టుకున్నారు. వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పిచ్చికుక్కల దాడి.. పలువురికి గాయాలు

వేంపల్లె,సెప్టెంబరు 6: వేంపల్లె పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని బైపాస్‌రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం పిచ్చికుక్క దారిన వెళ్లే వారిపై దాడి చేసింది. పలువురిని విచక్షణ రహితంగా కరిచింది. జమాల్‌వలి, తామస్, వెంకటసుబ్బమ్మ, గోపాల్‌రెడ్డితో పాటు పలువురికి రక్తగాయాలయ్యాయి. దీంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందారు. పట్టణంలోని కుక్కలను ఊరి నుంచి బయటకు పంపాలని ప్రజలు కోరుతున్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 6: మదనపల్లె మండలం, బసినికొండలో కుటుంబ కలహాలతో ఎస్ మహమ్మద్ (23) యువకుడు ఆత్మహత్యకు ప్రత్నించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మహమ్మద్ మదనపల్లె మండలం, వలసపల్లెకు చెందినషబ్రీన్ తాజ్‌ను పెళ్లి చేసుకున్నారు. ఇటీవల నెలరోజులు గడిచిన తరువాత షబ్రీన్ తాజ్ పుట్టింటికి వెళ్లి తాను కాపురానికి రానని చెప్పింది. దీంతో మనస్తాపానికి గురై అతను ఇంట్లోనే ఉరేసు కున్నాడు. స్థానికులు ప్రభుత్వ భోదనాస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి రెఫర్ చేశారు.

చవితి ఉత్సవాల సంబరాలకు సన్నాహాలు

● వేడుకలకు సర్వం సిద్ధం ● గ్రామాలకు తరలిన గణనాథులు





రాయచోటిటౌన్, సెప్టెంబరు6: జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి 9 రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న చవితి ఉత్సవాల సంబరాల సన్నాహ కార్యక్రమాలు శుక్రవారం అట్టహాసంగా మొదలయ్యాయి. దీంతో చవితి వేడుకలకు సర్వసిద్ధమైంది. ఇప్పటికే కొనుగోలు చేసిన వినాయక ప్రతిమలను వేదిక వద్దకు వేడుకగా తీసుకొచ్చారు. ఒక్కో వీధిలో 3 నుంచి 4 చోట్ల ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసుకుని వినాయక ప్రతిమలను సిద్ధం చేశారు. శనివారం నుంచి జరిగే ఉత్సవాల కోసం గణనాధుని వేదికల వద్ద యువకులతో, వినాయక విగ్రహాల తరలింపుతో పట్టణం కోలాహలంగా మారింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు ఉత్సవ కమిటీ సభ్యుల సమాచారాన్ని సేకరించి పోలీసులు అవసరమైన నిఘా ఏర్పాటు చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. మండపాల వద్ద విద్యుత్ వైర్లు లేకుండా చూసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఏదైనా ప్రమాదాలు జరిగితే కమిటీదే బాధ్యతని పోలీసు అధికారులు పీస్ కమిటీ సమావేశాల్లో వివరించారు.

జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం సహా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను తరలి స్తున్నారు. పట్టణంలోని కొత్తపేట, ఎస్ఎన్‌కాలనీ, ఎన్జీఓ కాలనీ, చౌడేశ్వరికాలనీ, సుద్దల వాండ్లపల్లె రోడ్డు, మదనపల్లె రోడ్డు, బోస్ నగర్, కంసలవీధి, గాంధీ బజార్, హరినాదవీధి, బ్రాహ్మణవీధి, పాతరాయచోటి, మాసాపేట, రెడ్డీస్‌కాలనీ, రాజులకాలనీ, చెన్న ముక్కపల్లె, కొత్తపేట రామాపురం, గాలివీడు రోడ్డు తదితర ప్రాంతా ల్లో వినాయకుడి ప్రతిమల ఏర్పాట్లు పూర్తిచేశారు. రాయచోటి డీఎస్పీ రామచంద్రరావు ఆధ్వర్యంలో అర్బన్ సీఐ చంద్రశేఖర్, రూరల్ సీఐ వరప్రసాద్ గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ : జిల్లా కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో రాయచోటి మున్సిపల్ కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతిభా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు.

వంద ప్రాంతాలకు పైబడి ప్రతిమల ఏర్పాటు

రాజంపేట, సెప్టెంబరు 6: చవితి ఉత్సవాల సందర్భంగా గణనాథులు ముస్తాబయ్యారు. రాజంపేట పట్టణంలోని సుమారు వంద ప్రాంతాలకు పైబడి వినాయక ప్రతిమల ను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహణకు యువకులు, పెద్దలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణంలోని యర్ర బల్లె, కొలిమివీధి, నూనెవారిపల్లె రోడ్డు, మన్నూరు, పాతబ స్టాండ్, సాయినగర్, బలిజపల్లెరోడ్డు, సరస్వతిపురం, కూచి వారిపల్లె, బ్రాహ్మణపల్లె చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో ఉత్సవాల కోసం విగ్రహాలను ఏర్పాటు చేశారు.

తరలుతున్న గణనాధులు

రామాపురం/సంబేపల్లె, సెప్టెంబరు6: చవితి పండుగ పురస్కరించుకుని కడప- రాయచోటి తదితర పట్టణ ప్రాంతాల నుంచి భారీగా గణనాధుల ప్రతిమలను భారీ వాహ నాల్లో తరలిస్తున్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో వందకు పైగా ప్రతిమలు కొలువు దీరడం విశేషం. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం చోటు చేసుకుంటోంది.

సంబేపల్లె : మండలంలో వినాయక ప్రతిమలను మండపాలకు తరలించారు. మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలో వినా యకుని ప్రతిమలను ఏర్పాటు చేసుకొని 11 రోజుల పాటు పూజలు నిర్వహించి మూడో రోజు నుంచి గంగ చెంతకు గణనాధుని చేర్చి ఉత్సవాలను ఘనంగా చేపడతారు.

సుండుపల్లి : చవితి మండపాల వద్ద విద్యుత్ శాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాలు తప్పక పాటించాలని ఏఈ రమేష్ బాబు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 14 గ్రామ పంచాయతీల్లో శనివారం వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల వద్ద ప్రమాదాలు జరిగితే దానికి నిర్వాహకులు కారణం అవుతారన్నారు.

మట్టి గణపతి ప్రతిమలనే పూజిద్దాం..

● వైవీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి



మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 6: మట్టిగణపతిలనే పూజిద్దాం, పర్యావరణం కాపాడుదామని వైవీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం వైవీయూ లలిత కళల విభాగం ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు తయారు చేసి.. వైస్‌చాన్సలరుతో పాటు ఇన్‌చార్జ్ రిజిస్ట్రారు ప్రొఫెసరు పద్మ, అకడమిక్ డీన్ ప్రొఫెసరు ఏజీ దాము చేతుల మీదుగా విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని కోరారు. వినాయక ప్రతిమల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడడం వల్ల అందులో ఉన్న రసాయనాలతో పర్యావరణానికి హానీ కలుగుతుందన్నారు. ప్రతి వీధి ప్రాణహానికి గురవుతుందన్నారు. అనంతరం ప్రొఫెసరు పద్మ, ప్రొఫెసరు దాము మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ కేవీ క్రిష్ణారెడ్డి, ప్రొఫెసరు శివప్రతాప్, డాక్టర్ జయంత్ కాశ్యప్, ఎన్ఎస్ఎస్‌పీవోలు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు : డీఈవో



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో మాధవీ

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 6: పట్టుదల, క్రమశిక్షణతో అనుకున్నది సాధించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ తెలిపారు. శుక్రవారం కడప నగరం జయనగర్‌కాలనీ ఎస్టీ బాలికోన్నత పాఠశాలలో 58వ అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా వయోజన విద్య ఆధ్వర్యంలో అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె విద్యార్థులనుద్దేశించి క్రమశిక్షణ, లక్ష్యాలపై వివరించారు. జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి సురేశ్ మహిళా సాధికారతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టరు సుబ్బారెడ్డి, సూపర్‌వైజర్లు మల్లిఖార్జునరెడ్డి, నరసారెడ్డి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.


మేనేజర్ - ఏడివిటి

కోదండ రామాలయానికి విరాళం

గాలివీడు, సెప్టెంబరు6: కోదండ రామాలయానికి దేవిరెడ్డి గీత రూ.57,116లు విరాళంగా అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఆలయ రాజగోపురం ప్రారంభోత్సవం సందర్భంగా రాయచోటి వీరభద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమణారెడ్డి సతీమణి దేవిరెడ్డి గీత గోపుర కళాశాల ఏర్పాటు నిమిత్తం ఈ మొత్తాన్ని విరాళంగా అందించినట్లు తెలిపారు.









ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన తప్పనిసరి


భాగంపల్లిలో అవగాహన సమావేశం నిర్వహిస్తున్న వైద్యాధికారులు

సుండుపల్లి, సెప్టెంబరు 6: ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరూ తప్పనిక అవగాహన కలిగి ఉండాలని సుండుపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి హసన్ వలి, డీఆర్‌పీ అల్లావలి తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్, సుఖవ్యాధులపై భాగంపల్లిలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆస్పత్రుల్లో హెచ్‌ఐవీ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఏవరైనా ఎయిడ్స్‌కు గురైనట్లు నిర్దారణ అయితే ప్రభుత్వం నిర్ణయించిన ఆస్పత్రుల్లో ఉచితంగా మందులు ఇస్తారని, వైద్యుల సలహాలు తప్పక పాటించాలన్నారు. జిల్లాలో ఆగస్టు 12 నుంచి అక్టోబరు 12వ తేది వరకు 200 గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన


యువతకు ఆఫర్ లెటర్స్ ఇస్తున్న కంపెనీ ప్రతినిధులు

రైల్వేకోడూరు(రూరల్) సెప్టెంబరు 6: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే స్థానిక గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి బి.హరికృష్ణ తెలిపారు. ఎంపీడీఓ ఏ.జాషువా మాట్లాడుతూ యువత అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. వృత్తిలో గుర్తింపు తెచ్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి మాట్లాడుతూ ఒక అవకాశం మంచి విజయానికి పునాది అని యువతీ యువకులు సద్వినియోగించుకోవలన్నారు. 67 మంది యువతీయువకులు పాల్గొనగా అందులో 24 మందిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్స్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిక్షన్ కంపెనీ ప్రతినిధి వై.వినయ్‌కుమార్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం వైఫల్యంతోనే ఇబ్బందులు

డ్రైనేజీల పరిశీలనలో మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, సెప్టెంబరు6: వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే పట్టణ ప్రజలు డ్రైనేజీతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ఓ మోస్తారు వర్షాలకు డ్రైనేజీ నీటితో బురదమయమైన మదనపల్లె రోడ్డును టీడీపీ నేతలతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణం కొలతల్లో కూడా అవినీతి జరిగిందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ఇసుక ఇక సులభం

టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని


మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో మాట్లాడుతున్న పంతగాని

రైల్వేకోడూరు(రూరల్) సెప్టెంబరు 6: ఇసుక ఇక సులభమని టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. శుక్రవారం బాలరాజు పల్లెలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి ఇసుక రీచ్ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఇసుక కావాల్సిన వారు కేవలం ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీలకు మాత్రమే డబ్బు చెల్లించాలన్నారు. ఉచిత ఇసుక రవాణాపై అనుమానాలు ఉన్నవారు రెవెన్యూ శాఖ అధికారులను వివరాలను అడిగి సమాచారం తెలుసు కోవచ్చని తెలిపారు. అధిక ధరలు వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కోడూరు సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సంబేపల్లె, సెప్టెంబరు6: జడ్పీహైస్కూల్ ఉపాధ్యాయుడు నిమ్మనపల్లి దేవప్రసాద్ రెడ్డిని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. గురుపూజోత్సవం సందర్భంగా కలెక్టర్ చామకూరి శ్రీధర్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాధరెడ్డి, డీఈఓ శివప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకోవడం విశేషమన్నారు. ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నైతిక విలువలు, సామాజిక స్పృహ, శాస్త్రీయత గురించి నేర్పించాలన్నారు. నిరంతరం పాఠశాల అభివృద్ధికి పాటు పడడమే కాకుండా సమయపాలన పాటించడంలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో దేవప్రసాద్‌రెడ్డి ముందంజలో ఉంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన సదస్సు

రాజంపేట, సెప్టెంబరు 6: అన్నమాచార్య యూనివర్శిటీలో శుక్రవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వర్క్‌షాపును నిర్వహించారు. ప్రస్తుత తరుణంలో ప్రపంచం ఎలా అభివృద్ధి చెందుతుందో తెలుసుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఎంతైనా అభివృద్ధి సాధించవచ్చని సైన్స్ అండ్ టెక్నాలజీ శిక్షకులు స్నేహలతారెడ్డి, దినేష్ తెలిపారు. వ్యవసాయంలో మొక్కలు పెంపకం, మొక్కల వల్ల ఉపయోగాలు, డిజిటల్ సమాచారం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిజిస్టర్ మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

గాలివీడు గేట్ సర్కిల్‌ని అన్నమయ్య కూడలిగా అభివృద్ధి చేయాలి

గాలివీడు, సెప్టెంబరు6: గాలివీడు గేట్ సర్కిల్‌ని అన్నమయ్య కూడలిగా అభివృద్ధి చేయాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రాలను సమర్పించారు. గాలివీడు రామాలయ రాజగోపురం కుంభాభిషేకానికి విచ్చేసిన మంత్రితో వారు మాట్లాడుతూ 700 ఏళ్ల పైబడి చరిత్ర కలిగిన పురాతన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి కీర్తనలను రచించిన అన్నమయ్య పేరుపై గేట్ సర్కిల్‌ని అన్నమయ్య కూడలిగా నామకరణం చేసి అభివృద్ధి చేయాలని కోరారు. కలెక్టరుకు సిఫారసు చేస్తూ వినతి పత్రం మీద మంత్రి సంతకం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు విజిల్స్ పంపిణీ

చిట్వేలి, సెప్టెంబరు 6: పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి విజిల్స్ పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద విజిల్స్ పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ పంచాయతీని శుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్నామన్నారు. చెత్తసేకరణకు విజిల్స్ సౌండ్ విని గృహ యజమానులు అప్రమత్తమై తమ ఇళ్లల్లోని చెత్తను ఇంటిముందు ఉంచినట్లు అయితే తమ స్వీపర్లు తీసుకుని ట్రాక్టర్లలో వేస్తారన్నారు. కార్యక్రమంలో పంచాయతి సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ముందస్తు చవితి సంబరాలు


మట్టితో చేసిన వినాయక ప్రతిమలతో విద్యార్థులు - ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నమండెం, సెప్టెంబరు6: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ముందస్తు వినాయక చవితి సంబరాలను నిర్వహించారు. పర్యావరణ కాలుష్య రహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా భక్తితో పాటు మానసిక ఆరోగ్యం సిద్ధిస్తాయన్నారు. ప్రతిమలను నిమజ్జనం చేయడం ద్వారా అవి నీటిలో కరిగిపోతాయని, తద్వారా పర్యావరణానికి ఎలాంటి ముప్పు ఉండదని ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు మట్టితో వినాయకుల ప్రతిమలు చేసే పోటీని నిర్వహించారు. విద్యార్థులు చేసిన మట్టి వినాయక ప్రతిమలను గ్రామాల్లో పంచి పెట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్పీఓ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

సిద్దవటం, సెప్టెంబరు 6: ప్రకృతికి ఏమాత్రం హాని కలిగించని మట్టి గణనాథున్ని పూజకు వినియోగించాలని సిద్దవటం ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీరాములు అన్నారు. సహజ రంగులతో తయారు చేసి మట్టి గణేష్ ప్రతిమలను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని విద్యార్థులను కోరారు. చెరువులకు, నదులకు నష్టం కలిగించే వ్యర్థపదార్థాల వినియోగం తగ్గించాలని, మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని పిలుపునిచ్చారు. పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని సిద్దవటంలో ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపతి ముద్దు - ప్లాస్టిక్ సహిత గణపతి వద్దు, మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం, పెన్నానది జలాన్ని కలుషిత రహితంగా ఉంచుదాం లాంటి నినాదాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సిద్దవటం పురవీధుల్లో ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలను ప్రశాంతంగా చేసుకోండి


రామాపురం పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతున్న లక్కిరెడ్డిపల్లె సీఐ

రామాపురం, సెప్టెంబరు6: గణేశ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో చేసుకోవా లని లక్కిరెడ్డిపల్లె సీఐ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ నిర్వాహకులతో పండుగ నిర్వహణ అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగ భక్తిపూర్వక ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. రోజువారి ప్రతిమల వద్ద భక్తిపూర్వకంగా భజనలు చేసుకోవాలన్నారు. అశ్లీల, రికార్డు డ్యాన్సులు లాంటివి ఉండకూడదన్నారు. నిలువెత్తు ప్రతిమలను నిమజ్జనం రోజున ఊరేగింపు వంటి విషయాల్లో పోలీసుల సూచనలు విధిగా పాటించాలన్నారు. నిర్వాహకులు, గ్రామాల ప్రజలు తమవంతుగా ఈ వేడుకలకు సంబంధించి పోలీసులకు సహకరించాలన్నారు. పలు గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీరబల్లిలో...

వీరబల్లి, సెప్టెంబరు6: ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను చేసుకోవాలని ఎస్‌ఐ మోహన్ నాయక్ సూచించారు. పీస్ కమిటీ సమావేశంలో వినాయక మండపాల వద్ద చిన్న సౌండ్ బాక్సులు మాత్రమే ఉప యోగించాలన్నారు. నిమజ్జనం రోజు చిన్నపిల్లలను, మందు తాగిన వారిని నిమజ్జనానికి దూరంగా ఉంచాలన్నారు. సాయంత్రం 7 గంటలోపు నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. తాగి నిమజ్జనంలో పాల్గొన కూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వీర బల్లి, సెప్టెంబరు6: రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం ఖాదర్‌వలి కోరారు. శుక్రవారం పెద్దివీడు పెద్ద హరిజనవాడలోని స్వయం సహాయక సంఘాలతో సమావేశమయ్యారు. బ్యాంకులు, ఉన్నతి, గ్రామ సమాఖ్యల ద్వారా వడ్డీలేని రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. సమావేశాల్లో పొదుపులు సక్రమంగా చెల్లిస్తే వెంటనే రుణాలు పొందవచ్చన్నారు. సీసీ కృష్ణయ్య, వీఓఏ లక్ష్మీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

పెనగలూరు, సెప్టెంబరు 6: ప్రతిఒక్కరూ పోషకాహారం తింటే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎ.విజయ కుమారి అన్నారు. ఎగువ నారాయణనెల్లూరు అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త ఎ.రాజమ్మ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, ప్రజలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు రాజమ్మ, శిరీషా, సహాయకురాలు వరలక్ష్మీ, ఏఎన్‌ఎం కవిత, ఆశా కార్యకర్తలు పద్మావతి, ఇందిరమ్మ పాల్గొన్నారు.

వైభవంగా గణనాధుల ఊరేగింపు

పెనగలూరు, సెప్టెంబరు 6: చవితి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామాల్లో ప్రతిష్ఠించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వినాయక విగ్రహాలను గ్రామాల్లోకి బ్యాండ్ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు, డీజే వాయిద్యాల నడుమ వైభవంగా బాణసంచా వెలుగులతో తీసుకుపోయారు. హరిజనవాడలో ప్రతిష్ఠించేందుకు తీసుకువచ్చిన ప్రతిమకు పాఠశాల వద్ద చాందిని బండి అలంకరణగా నిలిచింది. ఎన్ఆర్‌పురం, పల్లంపాడు, కేసీ పల్లె, పెనగలూరు, దిగువ హరిజనవాడ ప్రాంతాల్లో ప్రతిష్ఠించేందుకు తీసుకువచ్చిన విగ్రహాలను హైస్కూల్ సమీపం నుంచి ఆనందోత్సాహాలతో గ్రామాల్లోకి తీసుకుపోయారు. పెనగలూరు విగ్రహం ముందు నెల్లూరు బ్రాహ్మణకట్ట రాము కోలాటం ఆకట్టుకుంది.

యానాది కాలనీకి తాగునీటి సమస్య పరిష్కారం

రామాపురం, సెప్టెంబరు6: గువ్వలచెరువు గ్రామం యానాది కాలనీలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జోక్యంతో బోరు వేయించారు. తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్తులు ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధులతో ఆ గ్రామానికి సోమవారం బోరు వేయించారు.

డ్రైడే పాటించండి

సంబేపల్లె, సెప్టెంబరు6: డ్రైడే ఫ్రైడే పాటించడం వలన దోమలు నివారించి కీటక జనిత వ్యాధులను నివారించవచ్చని మలేరియా సబ్‌యూనిట్ అధికారి ప్రసాద్, జయరామయ్య పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లె ఆరోగ్య ఉపకేంద్ర పరిధి రామలయం వీధిలో పక్క వీధుల్లో ఫ్రైడే, డ్రైడేలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఆశావర్కర్లు లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టీడీపీ నేతలు

ఒంటిమిట్ట, సెప్టెంబరు 6: మండల టీడీపీ నేతలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి మండల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చెయ్యేరులోని బోడుగుంటపల్లె వద్ద ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ప్రారంభించడానికి వచ్చిన మంత్రిని కలిసి మండల అభివృద్ధిపై చర్చించారు. టీడీపీ నేతలు మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, అడ్వకేట్ రామదాసు, మావిళ్ల ఈశ్వరయ్య, బాలమునెయ్య, మోదుగుల నరసింహులు, శ్రీహరి, అడ్వకేట్ ఆదినారాయణ, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

వరదబాధితులకు విద్యార్థుల సాయం

లక్కిరెడ్డిపల్లె సెప్టెంబరు 6: పందిళ్లలపల్లె అప్పర్ ప్రేమరీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.7550 డీడీ రూపంలో జమచేశామన్నారు. డీడీని మండల విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్య చేతికి అందజేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు తెలిపారు. విజయవాడ ప్రాంతంలో వరద బీభత్సం చేసిందని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అందరు సహాయం చేయాలని కోరారు.

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

సంబేపల్లె, సెప్టెంబ రు6: మోడల్ స్కూల్ కు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్‌ఓ ప్లాంటును శుక్రవారం ప్రారంభించారు. ఎంఈఓలు రమాదేవి, శ్రీనివాసులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కలుషిత జలం తాగి వ్యాధుల భారిన పడకుండా ఉండాలని ప్రభుత్వం ఆదర్శ పాఠశాల కోసం ఆర్‌ఓ ప్లాంటును మంజూరు చేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని విద్యార్థులు జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు నాగభూషణం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

సిద్దవటం, సెప్టెంబరు 6: మాధవరం-1 పంచాయతీ ఎస్‌కేఆర్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం కడప అర్బన్ ఐసీడీఎస్ సీడీపీఓ సునంద ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఆహార పదార్థాలను, పాఠశాలలోని పరిసరాలు పరిశుభ్రత, పోషకాహార మాసోత్సవాల్లో నిర్వహించిన నిత్యావసరాల సరకులతో చేసిన ఆకృతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ శోభారాణి, సూపర్‌వైజర్ శ్రీవిద్య, అంగన్వాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

15 వరకు చవితి ఉత్సవాలు



పెనగలూరు, సెప్టెంబరు 6: మండల కేంద్రంలోని పి.కొత్తపల్లెలో కొత్తగా నిర్మించిన కార్యసిద్ధి వినాయకస్వామి ఉత్సవాలు శనివారం నుంచి ఈనెల 15 వరకు వైభవంగా తలపెట్టినట్లు తెలిపారు. శనివారం ఉదయం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, రాత్రి 8 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమం, ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఆదివారం రాత్రి 8 గంటలకు కుంకుమపూజ జరుగుతుందన్నారు. శుక్రవారం సాయంత్రం సిద్ధి బుద్ధి సమేత కార్యసిద్ధి వినాయకస్వామి కల్యాణోత్సవం, అనంతరం భక్తులకు అల్పాహార ప్రసాదం పంపిణీ చేస్తారన్నారు. శనివారం ఉత్సవరులతో రథోత్సవం నిర్వహిస్తారన్నారు. ఆదివారం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని గ్రామ పెద్దలు తెలిపారు.

సమస్యల పరిష్కారమేదీ?

అధికారుల తీరుపై జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యేల ఆగ్రహం





జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాసులు, హాజరైన సభ్యులు

చిత్తూరు రూరల్, సెప్టెంబరు 6: 'ఎప్పుడు మీటింగ్ పెట్టినా అధికారులు వస్తున్నారు. మేం చెప్పే సమస్యల్ని నోట్ చేసుకుంటున్నారు. పరిష్కారం మాత్రం చేయడం లేదు. రెండు నెలల కిందట జరిగిన జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేం ప్రస్తావించిన ఏ సమస్య కూడా పరిష్కారం కాలేదు' అంటూ ఆయా శాఖల జిల్లా అధికారులను ఎమ్మెల్యేలు నిలదీశారు. చిత్తూరులోని జడ్పీ సమావేశ మందిరంలో చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాలోని పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ప్రతిపక్ష ప్రజాప్రతినిధులూ హాజరయ్యారు. సమస్యలపై అధికారులను నిలదీశారు. జడ్పీ సమావేశాల్లో ఆయా అంశాలు, శాఖల గురించి ఎంత చర్చించినా ఫలితం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం పది అంశాలపై చర్చ జరగాల్సి ఉండగా.. ఒక్కో అంశం గురించే సుదీర్ఘ చర్చ జరగడంతో ఐదింటితో సమావేశాన్ని ముగించారు. దాదాపు ప్రతి ఒక్కరూ ఆయా సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. కొందరు జడ్పీటీసీలు కూడా మాట్లాడారు. వీరు చెప్పిన సమస్యలను కలెక్టర్ సుమిత్‌కుమార్ నోట్ చేసుకుంటూ పరిష్కార మార్గాలు చెప్పారు. ఈ సమావేశానికి తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీలు భరత్, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రగిరి, జీడీనెల్లూరు, తిరుపతి, పూతలపట్టు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, థామస్, ఆరణి శ్రీనివాసులు, మురళీమోహన్, జడ్పీటీసీలు, జేసీ విద్యాధరి, మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, తిరుపతి డీఆర్వో పెంచల కిశోర్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, సీఈవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

'ఇసుక' దుమారం

కర్ణాటక సరిహద్దులోని రామసముద్రం మండలంలో ఇసుక రీచ్ లేదని, ప్రజలు ఇళ్లు ఎలా నిర్మించుకోవాలని జడ్పీటీసీ రామచంద్రారెడ్డి నిలదీశారు. పక్క మండలాల నుంచి తెచ్చుకుంటుంటే పోలీసులు పట్టుకొని కేసులు పెడుతున్నారన్నారు. ఉచిత ఇసుక విధానమంటే ఇదేనా అని ప్రశ్నించారు. దీనిపై పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ కలగజేసుకొని ఇసుక కొరత ఉందని చెప్పండి కానీ.. ఉచిత ఇసుక విధానాన్ని మాత్రం ప్రశ్నించవద్దని సూచించారు. నదుల్లో ఇసుక లేకుండా వైసీపీ నాయకులు లూటీ చేస్తే ఎక్కడి నుంచి ఉంటుందని ఆయన ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ కలగజేసుకొని.. నదులు, వంకల్లో ఇసుక లేదని, మరోసారి వరదలు వస్తే తప్ప లభ్యం కాదన్నారు. పోలీసులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటున్నారని జడ్పీటీసీ అడిగిన ప్రశ్నకు 'ఫలానా చోట ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని తనకే పదుల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయని కలెక్టర్ సమాధానం చెప్పారు. ఎక్కడైనా మనుషుల ద్వారా మాత్రమే ఇసుక తవ్వుకోవచ్చని చెప్పారు.

ప్రాణాలు పోతున్నాయ్: థామస్

'గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో ఎలాంటి హెల్త్‌కేర్ సౌకర్యం లేదు. చిన్న రోడ్డు ప్రమాదం జరిగినా చిత్తూరు, చీలాపల్లి సీఎంసీకి తీసుకెళ్లాల్సి వస్తోంది. ఈలోపు ప్రాణాలు పోతున్నాయి. ఇక, జనరల్ ఫిజీషియన్, జనరల్ మెడిసిన్ చేసిన వైద్యులు అందించాల్సిన వైద్యాన్ని పెనుమూరు సీహెచ్‌సీలో కళ్లు, పళ్ల డాక్టర్లు చేస్తుండడం దారుణం. పాలసముద్రం, వెదురుకుప్పం మండలాల్లో పాము కరిస్తే వైద్యం కోసం కొన్ని కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది' అంటూ వైద్య సమస్యను కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే థామస్ తీసుకెళ్లారు. నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటి ఆస్పత్రి నిర్మించాలని కోరారు. జీడీనెల్లూరును ఇండస్ట్రీ హబ్‌గా మార్చడానికి అన్ని రకాల అవకాశాలున్నాయన్నారు. అధికారులు ముందుకు వస్తే తాను పెట్టుబడులు తీసుకొస్తానని, యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఇండస్ట్రీలన్నీ శ్రీసిటీకే పోతున్నాయని, అక్కడ మనవారికి ఉద్యోగాలు కల్పించడం లేదని ఆరోపించారు.

ఇంటికొకరికి డయేరియా

బంగారుపాళ్యం దళితవాడలో 400 కుటుంబాలు ఉంటే కలుషితమైన నీరు తాగి ఇంటికొకరు డయేరియాకు గురయ్యారని ఎమ్మెల్యే మురళీమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. ట్యాంకులు, పైపులు శుభ్రం చేయడం లేదని ఆరోపించారు.

విలువైన పట్టాలన్నీ వైసీపీ వాళ్లకే: నాని

విలువైన పట్టాలన్నీ వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు వారి సొంతవారికే కేటాయించారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆరోపించారు. చంద్రగిరి మండలం తొండవాడలో పేదల ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం ప్రభుత్వం భూసేకరణ చేసిందని, అందులో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు వారి బినామీల పేర్లపై పట్టాలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం అక్కడ భారీ ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. దీనిపై విచారించి రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు. నిజమైన అర్హులకు మాత్రం కొండల్లో గుట్టల్లో ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. ఐతేపల్లి- తిరుపతి మధ్య 108 వాహనం లేకపోవడం ఇబ్బందిగా మారిందని, దీంతో హైవేలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. చంద్రగిరిలో వాడకంలో లేని పీహెచ్‌సీని ప్రారంభించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతిలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వాస్పత్రికి కన్నా ప్రైవేటు ఆస్పత్రులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయాలని కోరారు.

ఒక్క డీఈవో కూడా రాలేదు: ఎమ్మెల్సీ

'ఉమ్మడి జిల్లాకు సంబంధించిన జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగుతుంటే ఒక్క డీఈవో కూడా సమావేశానికి హాజరు కాకపోవడం దారుణం. వారికి ప్రజాప్రతినిధులు, కలెక్టర్ అంటే లెక్కే లేదు'అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయా జిల్లాల పరిధిలో విద్యాశాఖలో సమస్యలుంటే ఎవరికి చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆగౌరవపరచడమేనన్నారు. రికార్డుల ప్రకారం చూస్తే నాడు- నేడు పనులు తొలివిడత ఇంకా పూర్తి కాలేదన్నారు. అసంపూర్తిగా ఉన్న కట్టడాల వద్దకు వెళ్లి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. నెల్లూరు జిల్లాలోని ఓ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గోడ కూలిపోయిన 8వ తరగతి విద్యార్థి మృతి చెందాడని, అనేక చోట్ల విద్యార్థులు గాయాలపాలవుతున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పోల్చుకుంటే అన్నమయ్య జిల్లా చదువులో వెనబడిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారులదేనన్నారు. అన్నమయ్య జిల్లాలో డిజిటల్ విద్య ప్రారంభం కాలేదని, విద్యార్థులకు ఒక్క ట్యాబ్ ఇచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.

చిత్తూరు డీఈవోపై ఫిర్యాదు

'చిత్తూరు డీఈవో దేవరాజు ఎమ్మెల్యేల మాటల్ని అస్సలు లెక్క చేయడం లేదు. ఏదైనా చెప్పినా పట్టించుకోవడం లేదు. దీన్ని మీరు సరిదిద్దండి' అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వైసీపీ మూలాలున్న డీఈవో దేవరాజు మీద పులివర్తి నానితో పాటు చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్ కూడా గతంలో ఆగ్రహించారు. రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

క్యాన్సర్ బాధితులందరికీ అందని చికిత్స: ఎంపీ

ఉమ్మడి జిల్లాలోని క్యాన్సర్ రోగులందరికీ చికిత్స అందించడం లేదని తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆరోపించారు. రోగుల సంఖ్య వేలల్లో ఉంటే చికిత్సకు నోచుకున్న వారు వందల్లోనే ఉన్నారన్నారు. దీనిపై దృష్టి సారించాలని తిరుపతి డీఎంహెచ్‌వోను ఆదేశించారు.

మదనపల్లె మార్కెట్‌లో నిలువుదోపిడీ

మదనపల్లె మార్కెట్‌లో టమోటా రైతులను వ్యాపారులు సిండికేట్‌గా మారి నిలువునా దోపిడీ చేస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు ఉదయ్‌కుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. 10 బాక్సుల టమోటాకు ఒక బాక్సు ఫ్రీగా ఇవ్వాలన్న జాక్‌పాట్ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. 30 కిలోల బాక్సుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వాటి స్థానంలో 15 కిలోల బాక్సులు ప్రవేశపెట్టాలని అధికారులను కోరారు.

సకల శుభాలు కలగాలి

చిత్తూరు సిటీ/చిత్తూరు, సెప్టెంబరు 6: ప్రజలందరి జీవితాల్లో సకల శుభాలు కలగాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక మండపాల్లో, నిమజ్జనం సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి సురక్షితంగా, సంతోషంగా పండగ జరుపుకోవాలని ఒక ప్రకటనలో కోరారు. ప్రజల జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఎస్పీ మణికంఠ ఆకాంక్షించారు. ఆయన జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

సవరం వారి పల్లెవద్ద ఏనుగుల విధ్వంసం



ఏనుగులు ధ్వంసం చేసిన చెరకు తోట, ధ్వంసమైన డ్రిప్ పరికరాలు

సోమల, సెప్టెంబరు 6: సోమల మండలం చిన్నఉప్పరపల్లె పంచాయతీ సవరంవారిపల్లె సమీపంలోని పొలాలను గురువారం రాత్రి తొక్కి నాశనం చేశాయి. గట్టువారిపల్లె చెరువుకోన సమీపంలో కొద్ది రోజులుగా మకాం వేసిన ఏనుగులు పగలు అడవిలో ఉండి రాత్రి పొలాలపై పడుతున్నాయి. రాత్రి వేళ వేరుశనగ పొలాల్లోకి అడవి పందులు వస్తుండడంతో కాపు కాసేందుకు వెళుతున్న రైతులు ఏనుగుల రాకను గుర్తించి పరుగులు పెట్టి గ్రామానికి చేరుకున్నారు. సవరంవారిపల్లెకు చెందిన రామయ్య, బాలాజీ చెరకుతోట, రాజాకు చెందిన వరి పొలంలో ఏనుగులు సంచరించాయి. డ్రిప్ పరికరాలు ధ్వంసం చేశాయి. మామిడి కొమ్మలు విరిచేశాయి. గట్టువారిపల్లె నుంచి నాలుగు, చెరువుకోన నుంచి మరో మూడు ఏనుగుల రావ డంతో రైతులు భయపడుతున్నారు. పలువురు రైతులు వేరుశనగ, టమోటా, వేసి పొలాల వద్ద అడవి పందుల కోసం రాత్రి జాగరణలు చేస్తున్నారు. ఏనుగులు ఈ ప్రాంతానికి రావడంతో దిక్కు తోచని స్థితిలో పడ్డారు. అటవీ అధికారులు స్పందించి ఏనుగుల బారి నుంచి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

మ్యారేజ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో దోపిడి

రిజిస్ట్రేషన్‌కు రూ.2500 వసూలు - ఆగ్రహించిన నూతన దంపతులు



సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో నమోదు ప్రక్రియ ఆగిపోవడంతో నిరీక్షిస్తున్న నూతన దంపతులు - సిగరెట్ ప్యాకెట్లతో పట్టుబడిన ఉద్యోగి

తిరుమల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని మ్యారేజ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సిబ్బంది నూతన దంపతుల నుంచి దోపిడీకి పాల్పడుతున్నారు. రిజిస్ట్రేషన్ ధర రూ.500గా ఉంటే కార్యాలయంలోని సిబ్బంది మాత్రం నిబంధనలకు విరుద్ధంగా రూ.2వేల నుంచి రూ.2,500 వసూలు చేస్తున్నారంటూ శుక్రవారం పలువురు నూతన దంపతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలోని పౌరోహిత సంఘంలో నిరంతరం సామూహిక వివాహాలు జరుగుతుంటాయి. ఈక్రమంలో భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం మ్యారేజ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పౌరోహిత సంఘంలోనే ఏర్పాటు చేసింది. పెళ్లిళ్లు జరిగిన వెంటనే భక్తులు ఈకార్యాలయంలో సంబంధిత పత్రాలు అందజేసి రూ.500 కట్టి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని పొందుతున్నారు. కొంతకాలంగా ఈ కార్యాలయంలోని సిబ్బంది భారీ స్థాయిలో భక్తుల నుంచి నగదు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈక్రమంలో శుక్రవారం సాయంత్రం కొందరు భక్తులు కార్యాలయ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు, ఫొటోలు అందజేసినప్పటికీ ఎలాంటి రసీదు లేకుండా అధిక మొత్తంలో వసూలు చేయడం అన్యాయమన్నారు. జరుగుతున్న తప్పును చెప్పుకుందామంటే సంబంధిత అధికారి కూడా అందుబాటులో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా టీటీడీ ఉన్నతాధికారులు, ప్రభుత్వ అధికారులు జరుగుతున్న అక్రమంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, వివాదం జరుగుతోందనే సమాచారంతో విజిలెన్స్ అధికారులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తిని తనిఖీ చేయగా తిరుమలలో నిషేధమైన సిగరెట్ ప్యాకెట్లు లభించడం గమనార్హం. దీంతో నూతన దంపతుల నుంచి జరుగుతున్న దోపిడీపై, నిషేధిత వస్తువులు లభించడంపైనా విచారణ చేపట్టారు.

బీటెక్ రెండో సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 6: పద్మావతి మహిళా యూనివర్సిటీ జూన్‌లో నిర్వహించిన బీటెక్ ఫస్టియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈఈఈ, మెకానికల్, ఈసీఈ కోర్సులకు సంబంధించిన రెండో సెమిస్టర్ ఫలితాలను.. ఎస్‌పీఎంవీవీ.. వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు పీఆర్వో శ్రీరజని తెలిపారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.20 కోట్లు

తిరుమల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.20 కోట్లు లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ గురువారం పరకామణి లెక్కింపులు నిర్వహించింది. ఈమేరకు రూ.3.20 కోట్లు ఆదాయం లభించినట్టు టీటీడీ శుక్రవారం ఉదయం ప్రకటించింది. ఇక, గురువారం 61,142 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే 21,525 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు.

ప్రశాంతంగా చవితి వేడుకలు : ఆర్డీవో



మండపాల నిర్వాహకులతో సమావేశమైన ఆర్డీవో మనోజ్‌కుమార్

వి.కోట, సెప్టెంబరు 6: వి.కోట మండల పరిధిలో వినాయక చవితి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రజలందరూ సహకరించాలని పలమనేరు ఆర్డీవో మనోజ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈసారి వేడుకలు అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ నిర్వహించనున్నట్లు తెలిపారు. వి.కోట అర్బన్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. వి.కోటలో నాలుగు రోజుల క్రితం చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతోను సమావేశం నిర్వహించారు. గతంలో జరిగిన ఘటనలను పరిగణనలోకి తీసుకుని ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా పండుగను జరుపుకోవాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ నిబంధనలను వివరించారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువెళ్లే క్రమంలో అన్ని వర్గాలు సంయమనంతో వ్యవహరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ప్రభాకర్ హెచ్చరించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన మూడు రోజుల అనంతరం పత్రపల్లె చెరువులో నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పార్వతి, ఎంపీడీవో మహ్మద్‌రఫీ, సీఐ సోమశేఖర్, ఎస్‌ఐ బాబు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో కార్మికుడిపై హత్యాయత్నం

● పోలీసుల అదుపులో పీలేరువాసి



గాయపడిన నరసింహ - దాడికి పాల్పడిన ఉదయ్‌కిరణ్

తిరుమల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో ఓ భవన నిర్మాణ కార్మికుడిపై పీలేరుకు చెందిన యువకుడు హత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. అనంతపురానికి చెందిన నరసింహ(34) కొన్నేళ్లుగా తిరుమలలో భవన కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం పాంచజన్యం విశ్రాంతి భవనం వద్ద ఉన్న కారు పార్కింగ్‌లో టీమాస్టర్‌గా పనిచేస్తున్న పీలేరుకు చెందిన ఉదయ్‌కిరణ్(22)తో వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ వీరంగం సృష్టించారు. సహనం కోల్పోయిన ఉదయ్‌కిరణ్ తన జేబులో ఉన్న ప్లాస్టిక్ గ్రిప్ పేపర్ కట్టర్‌తో నరసింహపై దాడిచేశాడు. దీంతో నరసింహ మెడపై తీవ్ర గాయమైంది. అక్కడున్న వారు బాధితుడిని తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి పంపారు. ఈ సమాచారంతో టూటౌన్ సీఐ మురళీమోహన్‌రావు సిబ్బందితో వెళ్లి ఉదయ్‌కిరణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డ నరసింహను మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని రుయాస్పత్రికి తరలించారు. టీ విక్రయం విషయంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం మొదలైనట్టు పోలీసులు తెలిపారు. కాగా, ఉదయ్‌కిరణ్ మత్తులో ఉన్నట్టు తెలిసింది.

టీటీడీ సమాచార కేంద్రాలు, ఆలయాలకు 75 వేల లడ్డూలు పంపాం

● టీటీడీ ఈవో శ్యామలరావు

తిరుమల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి లడ్డూలకు సంబంధించి దళారులను అరికట్టాలనే ఉద్దేశంతో గతనెల 29వ తేదీ నుంచి దర్శనం చేసుకోని వారికి ఆధార్‌కార్డుపై రెండు లడ్డూలు మాత్రమే ఇచ్చే విధానాన్ని ప్రారంభించామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దర్శనం చేసుకున్న భక్తులకు స్టాక్ లభ్యతను బట్టి రూ.50 చొప్పున కోరినన్ని లడ్డూలు అందిస్తున్నామన్నారు. చాలాకాలంగా బయటప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆలయాలు, చెన్నై, బెంగళూరు, వేల్లూరులోని టీటీడీ సమాచార కేంద్రాల్లో లడ్డూల డిమాండ్ ఉన్నప్పటికీ పంపలేకపోయామన్నారు. లడ్డూల జారీ విధానంలో నూతన మార్పుల కారణంగా నాలుగు రోజుల్లో దాదాపు 75 వేల లడ్డూలు ఆయా ప్రాంతాలకు పంపామన్నారు. దీన్ని శాశ్వత ప్రాతిపదికన అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఆయా ఆలయాల్లో ఇందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రోజుకు 3.5 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నామని, లడ్డూల తయారీని పెంచేందుకు అవకాశముందన్నారు. ఆవు నెయ్యి నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు లడ్డూ ప్రసాదం నాణ్యతను పెంచేందుకు ప్రస్తుతమున్న టెండర్ షరతులను అనుసరించి నాణ్యమైన నెయ్యి కొనుగోలు చేస్తున్నామన్నారు. గతంలో కల్తీ నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామన్నారు. ముఖ్యంగా నెయ్యి నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు.. టీటీడీకి ఒక గ్యాస్ క్రోమాటోగ్రాఫ్, హెచ్‌పీఎల్‌సీని విరాళంగా అందిస్తామని తెలిపాయన్నారు. దీని ధర సుమారు రూ.50 లక్షల వరకు ఉంటుందన్నారు. వీటిని ఈ ఏడాది డిసెంబరు నాటికి అమరుస్తారని వెల్లడించారు. అన్నప్రసాద విభాగాన్ని ఆధునీకరించడంతోపాటు అన్నప్రసాదాల పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు త్వరలో బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన నిపుణులు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అన్నప్రసాద కేంద్రాలను సందర్శిస్తారన్నారు. వీరి సూచనలతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా అన్నప్రసాద విభాగాన్ని శాశ్వతంగా సంపూర్ణస్థాయిలో ఆధునీకరిస్తామన్నారు. ప్రసాదాల్లో వినియోగించే జీడిపప్పు నాణ్యతపై కూడా దృష్టిసారించామన్నారు.

వృథా అవుతున్న సాంబారు, రసం

ఆన్‌లైన్ రేడియో ద్వారా భక్తిపాటలు ప్రసారం చేయండి

తిరుమలలోనూ డయాలసిస్ సౌకర్యం కల్పించండి

డయల్‌యువర్ టీటీడీ ఈవోలో భక్తులు

తిరుమల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అన్నప్రసాద భవనంలో సిబ్బంది భక్తులకు వడ్డించేటప్పుడు సాంబారు, రసం ఎక్కువగా పోసి వృథా చేస్తున్నారని నారాయణరాజు (కార్వేటినగరం), ఆన్‌లైన్ రేడియో ద్వారా ఉదయం, సాయంత్రం భక్తిపాటలు ప్రసారం చేయాలని మాలతి(హైదరాబాద్), భక్తులకు మెరుగైన కూరగాయలతో భోజనం పెట్టాలని రాఘవేంద్ర(వేలూరు) డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమం ద్వారా ఈవో శ్యామలరావు దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై ఈవో స్పందిస్తూ వృథా కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు పాటల ప్రసారంపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. కూరగాలయపై స్పందిస్తూ.. తిరుమలకు రోజూ 23 రకాల కూరగాయలు వస్తున్నాయని, మెనూ ప్రకారం నాణ్యత కలిగిన వాటినే అన్నప్రసాదాల్లో వాడుతున్నామని చెప్పారు. భాస్కర్(కడప) మాట్లాడుతూ.. లడ్డూలో నాణ్యత పెరిగిందని ప్రశంసించారు. మాడవీధుల్లో భక్తులు చెప్పులు లేకుండా నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నప్రసాద భవనంలో శ్రీవారిసేవకులకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, రూ.300 దర్శన టికెట్ రద్దు చేసుకుంటే డబ్బులు రీఫండ్ చేయాలని కోరారు. ఈవో బదులిస్తూ.. చెప్పులు లేకుండా భక్తులను అనుతించేలా భద్రతా సిబ్బంది పర్యవేక్షిస్తున్నారన్నారు. దివ్యాంగులకు అన్నప్రసాదాలను ప్రత్యేకంగా వడ్డిస్తామన్నారు. ఆన్‌లైన్ లక్కీడిప్‌లో సుప్రభాతం, తోమాల, అర్చన ఒక్కొక్కరికి కాకుండా, ఇద్దరికీ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, ఆలయంలోని క్యూలైన్లలో ఫ్యాన్లు, లైట్లు పనిచేయడం లేదని భావనారాయణ(గుంటూరు) తెలిపారు. చాలామంది సేవలకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఇద్దరికి డిప్‌లో సేవలు కేటాయించడం సాధ్యం కాదని, క్యూలైన్లో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఈవో బదులిచ్చారు. పరకామణిసేవ తరహాలోనే లడ్డూ ప్రసాదసేవను కూడా ప్రవేశపెట్టాలని ప్రదీప్‌కుమార్(హైదరాబాద్) కోరగా, టీటీడీ బోర్డు నిర్ణయం మేరకు లడ్డూప్రసాదసేవను రద్దు చేశామని ఈవో తెలిపారు. ఆన్‌లైన్‌లో గదులు పొందిన వారికి కాలినడక మార్గాల్లో స్కానింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని రమేష్‌బాబు (వైజాగ్) కోరగా, ఈవో పరిశీలిస్తామన్నారు. అంగప్రదక్షిణ టోకెన్లు పొందిన చాలామంది సేవకు రావడం లేదని, ఈక్రమంలో ఆఫ్‌లైన్‌లో కూడా ఇవ్వాలని ప్రవీణ్(కుప్పం) కోరారు. ఈ టోకెన్లను ఆఫ్‌లైన్‌లో ఇవ్వలేమని ఈవో బదులిచ్చారు. తిరుమలలో డయాలసిస్ సౌకర్యం కల్పించాలని వెంకటేష్ (హైదరాబాద్) కోరగా.. ఈవో పరిశీలిస్తామన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 6 : కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని మండల న్యాయసేవా సంఘ అధ్యక్షుడు, తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ పేర్కొన్నారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల పాఠశాలను శుక్రవారం న్యాయాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల తరగతి గదులు, పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, విద్యా భోదన పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి విద్యా సామర్థ్యాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో లోఓల్టేజ్ సమస్య ఎక్కువగా ఉందని, మంచినీటి శుద్ధి యంత్రం(ఆర్‌ఓ ప్లాంట్) పాడైందని విద్యార్థులు, ఉపాధ్యాయులు సమస్యను న్యాయాధికారి దృష్టికి తెచ్చారు. సంబందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని న్యాయాధికారి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షబానా, కోర్టు సిబ్బంది ఖాదర్‌వల్లి,నూర్జహాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం



మదనపల్లె టౌన్/అర్బన్, సెప్టెంబరు 6: చవితి వేడుకలను పురస్కరించుకుని పార్వతి సుతుడైన వినాయకుడిని పూజించేందుకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ప్రతి చోట మండపాలను ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు నిమగ్నమయ్యా రు. ఆయా మండపాలకు ఇప్పటికే పూజలందుకోవడానికి గణనాథులు తరలివెళ్లారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కళ్యాణమండపం, బెంగ ళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు వద్ద వివిధ ఆకృతులు, సైజులతో తయారు చేసిన వినాయకుడి ప్రతిమలను నిర్వాహకులు కొనుగోలుచేసి మండపాలకు ట్రాక్టర్లలో తరలించారు. అలాగే వినాయక ప్రతిమల వద్ద పూజ కోసం పూలు. పండ్లు తదితర పూజా సామగ్రిని తీసుకెళ్లేందుకు ప్రజలు మార్కెట్లకు వెళ్లడంతో జనాలతో కిటకిలాడాయి. సందట్లో సడే మియా అన్నట్లు పూలు, పండ్లు పూజాసామగ్రిని కొందరు అధిక ధరలకు విక్రయించినట్లు జనం వాపోయారు. మదనపల్లె పట్టణంలో పలు చోట్ల ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందించారు.

ములకలచెరువులో: ములకలచెరువులో శుక్రవారం నుంచే వినాయక చవితి సందడి నెలకొంది. కాగా వారపు సంత కూడా ఉండడంతో పట్టణం జనంతో కిక్కిరిసిపోయింది. వినాయక చవితి సందర్భంగా పూల ధరలు చుక్క లనంటాయి. కిలో చామంతి రూ.400లకు విక్రయించారు. బంతి పూలు కిలో రూ.60 వరకు విక్రయించారు.

పీలేరులో: వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు పీలేరు ప్రజలు సమాయాత్తమయ్యారు. ఒక్క పీలేరు పట్టణంలోనే 100పైగా సెంటర్లలో విగ్రహాలు ఏర్పాటు చేయడం రివాజు. పీలేరు పట్టణం సాయంత్రం నుంచి పూజాసామాగ్రి కొనుగోలు కోసం ఇళ్లలో నుంచి బయటకు వచ్చిన ప్రజలతో నిండిపోయింది. వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలనే లక్ష్యంతో స్థానిక సాయిబాబా భవన నిర్మాణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని పలువురు అధికారులు, టీడీపీ నాయకులు వినాయకుడికి పూజలు చేసి ప్రారంభించారు.

తంబళ్లపల్లెలో :తంబళ్లపల్లె మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగకు మండపాలు ముస్తాబయ్యాయి. మండల కేంద్రంలోని పాత కళాశాల మైదానంలో గణేశ్ యూత్ (వినాయక ఉత్సవకమిటీ) ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు ఉంటాయనితెలిపారు. మండపం వద్ద శని, ఆది, సోమ వారాలు 3 రోజుల పాటు అన్నదానం ఉంటుందన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తు చేయిస్తాం



మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మండల టీడీపీ అధ్యక్షుడు పాలగిరి సిద్ధా

ములకలచెరువు, సెప్టెంబరు 6: కస్తూరిబాగాంధీ బాలికల విద్యా లయంలో మరమ్మత్తులకు గురైన మినరల్‌వాటర్ ప్లాంట్‌ను బాగు చేసేందుకు అయ్యే ఖర్చు భరిస్తామని టీడీపీ మండల అధ్య క్షుడు పాలగిరి సిద్ధా పేర్కొన్నారు. స్థానిక కస్తూరిబా విద్యాలయంలో నెలకొన్న సమస్యలు....అన్నంలో పురుగులు వస్తున్నా యని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై స్పందించారు. ఎంఈవో వెంకటరమణతో కలిసి పాలగిరి సిద్ధా, టీడీపీ నాయకు లు శుక్రవారం పాఠశాలను సందర్శించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేత తోట గిరిధర్, టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నకిష్టా, మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు నాగరాజుయాదవ్, భజంత్రి రామాంజులు, రెడ్డెప్ప, గొడ్డుమూరు రవి, సుబ్బినా యుడు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి



మట్టివినాయక ప్రతిమల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు6: మట్టి వినాయకుల ప్రతిమలనే పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లె పట్టణంలో పలుచోట్ల స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ సర్కిల్‌లో గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 300లకు పైగా వినాయక ప్రతిమలు, మొక్కలు పంపిణీ చేశారు. స్థానిక నీరుగట్టువారి పల్లె మార్కెట్ యార్డు వద్ద తెలుగు యువత నాయకులు కట్టాదొర స్వామినాయుడు ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. తాజ్ హోటల్ యాజమాని, సేదా సేవా సంస్థ వ్యవస్థాపకుడు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ ్వర్యంలో 650 మట్టి వినాయక ప్రతిమలు, మొక్కలను ఎమ్మెల్యే చేతులమీదుగా పేదలకు పంపిణీ చేశారు. మెట్రో కాంప్లెక్స్ వద్ద హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో అబూబక్కర్ సిద్ధిక్ మట్టి విగ్రహాలు, మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు.

కురబలకోటలో: వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ కమాల్ బాషా పిలుపునిచ్చారు. మిట్స్ రెస్పాన్సిబుల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టిబొమ్మల తయారీపై పోటీలు నిర్వహించారు.

నిమ్మనపల్లిలో: మండలంలోని పలు గ్రామాలకు మదనపల్లి జనసేన సీనియర్ నాయకుడు తోటకళ్యాన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మండలంలోని దిగువపల్లి, పారేసువారిపల్లి, యగువపల్లి, యర్రప్పగారిపల్లి, కుమ్మరపల్లి, పూలవాండ్లపల్లి, కొత్తపల్లి, అగ్రహారం, బండమీదపల్లి, నాయునివా రిపల్లి, వడ్డిపల్లి గ్రామస్థులకు వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

పీలేరులో: పర్యావరణ పరిరక్షణలో భాగంగా పీలేరులోని సాయిబాబా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం భక్తులకు మట్టి వినాయక ప్రతిమలు వితర ణగా అందజేశారు. కార్యక్రమంలో వారు రెండు వేల మట్టి ప్రతిమలను భక్తులకు పంచి పెట్టారు.

వాల్మీకిపురంలో: వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వాల్మీకిపురం స్టేట్‌బ్యాంక్ మేనేజర్ చైతన్య శుక్రవారం బ్రాంచ్ కార్యాలయంలో 70మందికి పైగా ఖాతాదారులకు మట్టి వినాయక విగ్రహాల కిట్టు బ్యాగులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మదనపల్లె చీఫ్ మేనేజర్ నరసింహులు, ఏపీ ఎం నరసింహులు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

కలికిరిలో భారీ వినాయక విగ్రహాల వితరణ

కలికిరి, సెప్టెంబర్లు 6:కలికిరి పంచాయతీకి చెందిన యువ చార్టెడ్ అకౌంటెంట్ గ్రామస్థులకు దాదాపు రూ.35 వేల ఖరీదు చేసే 15 భారీ విగ్రహాలను ఉచితంగా అందజేశారు. కలికిరి పంచాయతీ అండేకురవపల్లెకు చెందిన సిబ్యాల దినకర్ బెంగుళూరులో చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ రహంతుల్లా, కలికిరి పంచాయతీ మాజీ సర్పంచు నల్లారి లక్ష్మీకర్ రెడ్డి ఆయా గ్రామాలకు చెందిన యువకులకు ఈ విగ్రహాలు అందజేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ములకలచెరువు, సెప్టెంబరు 6: ములకలచెరువు మండలం మద్దినాయనిపల్లె పంచాయతీ దారంవారిపల్లెలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి చర్యలు చేపట్టారు. గ్రామస్థులు గురువారం ములకలచెరువుకు చేరుకుని నీటిసమస్యను జయచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఆయన శుక్రవారం గ్రామంలో కొత్తబోరు వేయించారు. బోరులో నీరు పుష్క లంగా పడ్డాయి. దీంతో గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

సకాలంలో వైద్యమందక పాడి ఆవు మృతి

పెద్దతిప్పసముద్రం సెప్టెంబర్ 6 : సకాలంలో పాడి ఆవుకు వైద్యం అందక ఆసుపత్రి ఆవరణలోనే మృతి చెందింది. మండలంలోని రంగసముద్రంకు చెందిన నాగరాజు, శంకరమ్మదంపతులు పాడి ఆవు పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆవుకు కుడితి పెట్టారు. ఆ క్రమంలో కుడితిలో ఉన్న ఓ కందగడ్డ ఆవు గొంతులో ఇరుక్క పోయింది. ఇది గమనించిన బాధిత రైతు హుటాహుటిన పశువైద్యశాలకు తీసుకెళ్లారు అయితే ఆసుపత్రిలో సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో పాడి ఆవు నొప్పితో విలవిల్లాడుతూ ఆసుపత్రి ఆవరణలోనే మృతి చెందినట్లు భాధితులు తెలిపారు. ఆవు మృతితో రూ.80వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. కాగా మండల పశువైద్యుడు రమేష్ నాయక్ ఘటనా స్థలానికి చేరుకుని పాడి ఆవుకు పోస్టుమార్టం నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. సదరు పాడి ఆవుకు ఇన్సూరెన్స్ ఉందని రైతుకు నష్ట పరిహారం వస్తుందన్నారు.

గంజాయి అమ్మకాలపై ఉక్కు పాదం

గుర్రంకొండ, సెప్టెంబరు 6:గుర్రంకొండ పట్టణంలో గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని వాల్మీకీపురం సీఐ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో రాత్రి పూట పాఠశాలలు, దేవాలయ వద్ద యువకులు కనబడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. ఎస్‌ఐ మధురామచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

కలకడ, సెప్టెంబరు 6:వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల భారీన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ కిశోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని ముడియంవారిపల్లె, దిగువపాలెం పాఠశాల్లో విద్యార్థులు, గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 6: మదనపల్లె మండలం, బసినికొండలో కుటుంబ కలహాలతో ఎస్ మహమ్మద్ (23) యువకుడు ఆత్మహత్యకు ప్రత్నించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మహమ్మద్ మదనపల్లె మండలం, వలసపల్లెకు చెందినషబ్రీన్ తాజ్‌ను పెళ్లి చేసుకున్నారు. ఇటీవల నెలరోజులు గడిచిన తరువాత షబ్రీన్ తాజ్ పుట్టింటికి వెళ్లి తాను కాపురానికి రానని చెప్పింది. దీంతో మనస్తాపానికి గురై అతను ఇంట్లోనే ఉరేసు కున్నాడు. స్థానికులు ప్రభుత్వ భోదనాస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి రెఫర్ చేశారు.

పోటీతత్వంతో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

వాల్మీకిపురం, సెప్టెంబరు 6: క్రీడల్లో పోటీతత్వంతో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం వాల్మీకిపురం పట్టణ సమీపంలోని జవీఎస్‌సీఎస్ క్రీడా మైదానంలో మదనపల్లె డివిజన్ అండర్-14 జిల్లా ప్రాబబుల్స్ ట్రైల్స్ క్రికెట్ మ్యాచ్‌లను ఆయన పర్యవేక్షించారు. ఈకార్యక్ర మంలో మదనపల్లె డివిజన్ కోచ్ సునీల్‌కుమార్, గ్రౌండ్ ఇన్‌చార్జి లు మహ్మద్‌షాహిద్, భరత్, సీనియర్ క్రీడాకారులు ఖాదర్‌బాబా, రామకృష్ణ, పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేతకు సతీ వియోగం

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 6: మదనపల్లె జనసేన నేత శ్రీరామ రామాంజనేయులు సతీమణి నళిని అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా రామాంజనేయులు నివాసానికి వెళ్లి నళిని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.